# ఓ మగాడా ఒక్కక్షణం ఆగు!

చిట్టారెడ్డి సూర్యకుమారి




'నలంద'కి పెళ్లి నిశ్చయమైంది

శుభలేఖలను పుస్తకాల్లో పెట్టుకుని కాలేజీకి వచ్చింది. పిగ్గనుబుల్లో దాచుకుని లెక్చరర్స్ కిచ్చింది. పెళ్లైన మేడమ్స్ 'కంగ్రాచ్యులేషన్స్' అన్నారు.

పెళ్లికాని మిస్సులు ఈర్ష్యపడ్డారు. లోలోన నిట్టూర్చారు. ఆనందంగా స్నేహితులకు పంచింది.

"పెళ్లి చేసుకుంటున్నావా నీ చదువు గోయిందా! గోయిందా!" అంటూ గోడవ చేశారు.

బి.ఏ. ఆ తర్వాత యం.ఎ. చదివాక పెళ్లి చేసుకుందాం అనుకుని తగిన భర్త రాక, తగినంత కట్నం యిచ్చుకోలేక మిస్‌లుగామిగిలిపోయినమిస్‌లు గుర్తుకురాగా

"ఎంత చదివినా చివరికి పెళ్లిచేసుకోక తప్పదు కదా! మంచి సంబంధమేదో వచ్చి వుంటుంది. డాక్టరా! ఇంజనీరా!" అంటూ శుభలేఖను చూశారు ఆత్రంగా.

పెళ్లికూతురు పెళ్లి కొడుకుల పేర్లు మాత్రమే వున్నాయి. డిగ్రీలు ఏమి లేవు.

"ఏం చేస్తున్నాడోయ్ నీ..డ్పి?"

"ఓ ప్రైవేట్ కంపెనీలో పని చేస్తున్నారు...."

త్సాహ పడిపోయారు,

ఆ వయస్సులో కన్నెపిల్లలు ఎన్నో కలలు కంటారు. లోకం పోకడ తెలియని ఆ వయస్సులో అందరూ డాక్టర్లు - ఇంజనీర్లు కావాలని, 'మిల్సుఎండ్ బూన్స్' నవలల్లో వున్నట్లు పెద్ద బంగళా - తోట - పొడుగాటి కారు ఆజాను బాహుడైన మగవాడు వస్తేగాని పెళ్లాడకూడదనుకుంటారు.

కాని నలంద మధ్య తరగతి కుటుంబానికి చెందిన పిల్ల. లక్ష-రెండు లక్షలు యిచ్చి- డాక్టర్లను కొనుక్కోలేదు, కోరిక వున్నా అవి గొంతెమ్మ కోరికలు. నెరవేరేవి కావు అని తెలుసు.

అందుకే తల్లి-దండ్రులు తెచ్చిన ఐదు వందల రూపాయల జీతం గలవాణ్ని చేసుకోటానికి ఒప్పుకుంది.

'నలందన'కి నవ్వు వచ్చింది,

తను ఒప్పుకోవటం మేమిటి? అసలు తన ఇష్టా అయిష్టాలు ఎవ్వరూ అడుగలేదు. తను వచ్చిందా-లేదా! అని పెళ్ళి చూపులకు వచ్చిన ఆ అబ్బాయినే అడిగారు. అబ్బాయికి తను నచ్చినందుకు- తనని అంతా అదృష్టవంతురాలని అన్నారు. మొదటి పెళ్ళి చూపుల్లోనే పెళ్ళి ఖాయం

కట్నం కానుకలు అంతా మీ ఇష్టమే! మారు ఎంత ఇచ్చినా మాకు సంతోషమే!

మీ అమ్మాయికి మీరేమి పెట్టుకుంటారో పెట్టుకోండి కాని పెళ్లి మాత్రం ఘనంగా చెయ్యాలి! అన్నారు.

'ఆహాహ! ఒహోహో! ఈ కాలంలో ఇలాంటి వాళ్లు యింకావున్నారా!, అంటూ బంధుమిత్రులు పెళ్లికొడుకు తల్లి-దండ్రులను ఆకాశాని కెత్తేశారు.

నిశ్చితార్థం చేసుకుంటూ కట్నం క్రింద ఓపది వేలు యిస్తాం! అని నలంద తండ్రి గొప్పగా చెప్పేశాడు. అంత డబ్బు ఎక్కడిది! ఇన్నట్లుగా ఆశ్చర్యంగా ఇంట్లో వాళ్లంతా యజమానివైపు చూశారు.

మళ్ళీ వాళ్లెక్కడ మనస్సు మార్చుకుంటారోనని వెంట వెంటనే మూహూర్తాలు పెట్టుకున్నారు,

నాకు ఇప్పుడిప్పుడే పెళ్ళి వద్దు. బి.ఏ. ఆ తర్వాత ఎం.ఎ చదువుతాను. ఊళ్లోనే వున్న కాలేజీకి, నడిచే వెళ్లొచ్చు - బస్సు కర్చులు కూడా లేవు కదా! అని, ఇంకా, ఇంకా చదువు కోవాలని వుత్సాహం! తెలిసి వున్న 'నలంద' నోరెత్తి తన అభిప్రా

ఎందుకని?

కట్నం - వరకట్నం! మహమ్మారిలా అన్ని తరగతులకు పాకిపోయింది.

కూతుర్ని చదివించుకోవాలని ఏతండ్రికైనా వుంటుంది. చదివించి అంతకు అంత కట్నం యిచ్చి పెళ్ళి చేసే శక్తి మాత్రం లేదు. రెండింటిలో ఒకటి మాత్రం చేయగలడు. ఈ సమాజంలో స్త్రీకి పెళ్ళి ముఖ్యం అందుకే కూతురికి పెళ్ళి చేసి పైకండువాదులి పేసుకుంటాడు.

నలంద చదుకోవాలన్న కోరికను చంపుకున్నది. అతనికి డిగ్రీ లేకపోయినా దిగులు పడలేదు. అతనికి ఏవంకా లేనందుకు తను నిజంగానే అదృష్టవంతురాలనుకుంది.

పెళ్ళి కొడుకు వాళ్లు కట్నం కానుకలు డిమాండ్ చేయలేదు. కనక ఆబాధ లేదు. అందుకే నలందకి రెండు బంగారు గాజులు చేయించారు. మెడలో గొలుసు అమ్మది తీసివేసింది.

చెవులకి కమ్మలు చిన్నప్పటి నుంచి వున్నవే.

పెళ్ళి కొడుక్కి రిస్ట్‌వాచ్ పెట్టామన్నారు. అందుకని పెళ్ళి కొడుకు తల్లి సూత్రపు చైను తెచ్చింది.

పెళ్ళిలో మగ పెళ్ళివారికి మర్యాదంకే లోపం రాకుండా నిముష నిముషానికి పెళ్ళి కూతురు తండ్రి స్వయంగ ప్రతి వొక్కరిని ఏం కావాలం అడుగుతునే వున్నాడు,

పెద్దవాడు మర్యాదస్తుడ ఎలా తిరుగుతున్నాడో పాపం ఆడపిల్ల తండ్రి. తప్పదు మరి అందరి సానుభూతి కూరగొన్నాడు.

పెళ్లి యే అవాంతరాలు లేకుండా జరిగిపోయింది. పెళ్ళి కూతురు తండ్రి చెప్పినట్లుగా పదివేలు కట్నం ఇస్తాడు-యిస్తాడు అని ఎదురు చూస్తున్నారు. పెళ్ళికొడుకు వాళ్ల మధ్య తరగతి కుటుంబం కాదు, వాళ్లకి పెళ్ళి ఖర్చు ఎక్కువ గానే అయింది. కట్నం డబ్బు ఎటూ వస్తుంది కదా అని మరీ బిగదీసుకుని వుండక దర్జాగా అనుకున్న దానికంటే ఎస్టిమేషన్ వేసుకున్న దానికంటే ఎక్కువ ఖర్చు చేశారు.

చేతిలో లేకుంటే అప్పుకూడా చేసి తెచ్చారు.

అబ్బాయి కట్నం డబ్బు అటు తీసుకుని యిటు ఇచ్చేశాం అన్నారు.

కష్టార్జితం కాని కట్నం పైసలు మహా రుచిగా వుంటుంది. ఈజీ మనీ కదా! వాడి తర్వాత పిల్లలు కూడా మగ పిల్లలైతే ఎంత బాగుండేది! అని అనుకోకుండ వుండక పోయారు.

కంపెనీకి బస్సులో పోవాలంటే మహా కష్టంగా వుంటుంది. రద్దీలో తోపుకుని, పరుగెత్తి ఎక్కేటప్పటికి తినిన టిఫిన్ కాస్తా అరిగి పోతుంది.

కట్నం డబ్బుతో స్కూటర్ కొనుక్కోవాలని ప్లాన్ వేశాడు పెళ్ళికొడుకు.

పెళ్లాం వస్తుందని కాక, స్కూటర్ వస్తుందని కలలు కంటున్నాడు. రెండు మూడు సెకండ్ హాండ్‌వి చూసి కూడా వచ్చాడు. ఒకరికి అడ్వాన్సు కూడా యిచ్చాడు, వాహనం అంటే మగవాడికి భలే యిష్టం. అది అతని బలహీనతకూడా పెళ్లాం కంటె ఎక్కువ మక్కువ చూపిస్తాడు,

మధ్య తరగతి వాళ్లకు వోపిక, సహనం ఎక్కువ. అందుకే కట్నం యిస్తానన్న డబ్బు చేతిలో పడేదాకా వోర్పు వహించారు, పరువు మర్యాదలంటే పట్టుకుని వ్రేలాడుతారు. అందుకే బరితెగించి కట్నం డబ్బు చేతిలో వేస్తేగాని తాళి కట్టను- అని పెళ్ళి కొడుకు గాని, తండ్రిగాని అవలేదు.

వాళ్లు ఇవ్వకనే, వీళ్లు అడగకనే పెళ్ళి జరిగి పోయింది,

'పదివేలు' కట్నం మీరు ఇస్తానన్నారు. మాట చెప్పారు ఏది ఆ డబ్బు! అంటూ మధ్యవర్తుల ద్వారా కబురు పెట్టారు.

ఆ కబురు అందుకున్న పెళ్ళికూతురు తండ్రి హుటాహుటిగా పరుగెత్తుకుని వచ్చారు.

పెళ్ళి కొడుకు తండ్రి రెండు చేతులూ పట్టుకుని

"బావాగారు! సమయానికి అందలేదు- ఇస్తానని పదిమంది ముందు చెప్పాక ఇవ్వకపోను, ఫలానా చోట పదిసెంట్ల భూమివుంది. అది అమ్మి ఇద్దామనుకున్నాను, అర్జంటుగా అమ్మాలంటే తక్కువ ధర పలుకుతున్నారు. సరైన ధర పలకగానే చిటికలో మీ డబ్బు తెచ్చి మీ చేతుల్లో వుంచుతాను" అంటు రెండు చేతులెత్తి నమస్కారం చేశాడు.

కష్టసుఖాలు తెలిసిన వాళ్లు - ఒకే తరగతిలో ప్రయాణం చేసేవాళ్లు అతని కష్టం అర్థం చేసుకున్నారు,

ప్రక్క కూర్చున్న నవవధువు నలందను చూశాడు శివాజీ! అమ్మాయి అందంగా వుంది. వయస్సు, యవ్వనం మరీ ఆకర్షణీయంగా వున్నాయి.

ఆ రోజే పెళ్ళి అయింది. కొత్త పెళ్లాం. అంతా కొత్త. ఆ మోజులో స్కూటర్‌ని మరచిపోయాడు పెళ్ళి కొడుకు.

పెళ్లాం భలే బాగుంది, భార్యతో యింత సుఖం వుంటుందని అనుకోలేదు, శారీరకమైన సుఖం కాదు, ఎంత డబ్బు పారేసినా ప్రపంచంలో ఏపని వాళ్ళు చేయని పనులు ప్రేమగా యిష్టంగా చేసి పెడుతుంది.

పెళ్ళయిన మగవాడు ఎంత జులాయి వెధవైనా సరే దేనికి పనికిరాని వాడైనా - వాడొకరికింద బానిసైనా సరే- వాడికో భార్య వుంటే వాడి కోపతాపాలు. బడాయి ఒకటేమిటి అన్నీ భార్య అనే రెండు అక్షరాల స్త్రీ దగ్గర చెల్లిపోతాయి. అతడు ఆడిస్తే ఆడుతుంది. అతను నవ్విస్తే నవ్వుతుంది మగవాని-చేతిలో మైనపు బొమ్మ ఆడది.

పెళ్ళి అయిన మగవాడు ఒక్క రోజులో మహారాజంతటి వాడైపోతాడు. తాళి కట్టిన మరుక్షణం నుంచి అతని జీవిత విధానమే మారిపోతుంది.

అతను తొడుక్కునేచొక్కా నుంచి వేసుకునే చెప్పులుదాకా- మెరుస్తుంది. బ్రష్‌పై టూత్ పేస్టు వేసి, తువాలు భుజంపై వేసి ముఖం కడుకుని రమ్మంటుంది. ఆతరాత్రి క్షవరం చేసుకోవటంలో సాయం వుంటుంది. వీపు రుద్ది స్నానంచేయిస్తుంది.

అలా ప్రారంభమవుతుంది. మగవాడి వివాహ జీవితం!

o o o

నలంద పెళ్లి శివాజీతో జరిగిపోయింది. ఆచారాలు- అక్కడ నిద్రలు. ఇక్కడ నిద్రలు. చిన్న హనీమూన్ కూడ జరుపుకున్నారు.

రోజులు క్షణాల్లా గడచి పోయాయి.

కొత్త దంపతులు దివినుండి భువికి వచ్చారు. (రాక తప్పదు)

నలంద బి. ఎ. ఆఖరి సంవత్సరం మరో ఆరు నెలలు కాలేజీకి వెళ్తే డిగ్రీ వస్తుంది.



"బాగా చదువుకో, వుత్తరాలు వ్రాస్తూండు. నాకు సెలవు లేదు. వెళ్లి డ్యూటీలో చేరిపోవాలి. జీతం నష్టం మీద ఇప్పటికే ఒకవారం రోజులు వున్నాయి." శివాజి భార్యను వదలి వెళ్ళలేక, తిరిగి తిరిగి చూస్తూ వెళ్తుంటే, నలంద కన్నీరు మున్నీరుగా ఏడ్చింది.

(పాపం పిచ్చి ముండ)

బస్సులో ఎక్కి కూర్చున్నాడే కాని శివాజీకి, నల్లంద కన్నీళ్ళ కళ్లు జ్ఞాపకం రాగా బస్సుదిగి పోయాడు. భర్తను చూడ గానే నలంద దుఃఖాశ్రువులు ఆనందాశ్రువులుగా తిరిగి పోయాయి. భర్త కౌగిలిలో కరిగి, కరిగి పోయింది.

అంత ప్రేమగల భర్త లభించినందుకు మంగళసూత్రాలు కళ్ళకు అద్దుకోవడమే కాదు అతని పాదాలు ముట్టి పెట్టుకుంది. (ఎంత అయినా నవతరం యుగం కదా! మన స్త్రీ అంత వరకైనా ఎదిగింది సంతోషం)

నెల రోజుల భర్తను విడిచి వుండలేక పోయింది. (పాపం ప్రేమికురాలు)

ప్రైవేటుగా చదువు కుంటాను అంటూ భర్తతో పయనమైంది. నలంద.

ఇన్నాళ్లు యం. ఏ. ఏక చదువుతాను అన్న నలంద, పుట్టిల్లు-పుట్టిన ఊరు-తల్లి తండ్రులు- తోబుట్టువులను వదలి, నిన్నగా మొన్న తెలిసిన భర్తఅనే వాడితో నమ్మకంగా కొత్త వూరికి, కొత్త వాళ్ళ మధ్యకు ఇష్టంగా వెళ్ళిపోయింది. (పాపం అమాయకురాలు)

నలంద కోటి ఆశలతో బంగారామైన భవిష్యత్తును వూహించుకుంటూ కొత్త కాపురానికి వచ్చింది.

బంగళా-తోట-ఫ్రిజ్-ఏ సి. అంబాసిడర్ కార్లు- లేవని దిగులు పడలేదు.

భర్త ఐదువందల రూపాయల జీతగాడని తెలుసు. పుట్టిల్లు దాగానే ఇక్కడా జనతా కపార్టుమెంటు అని తెలుసు. అప్పటి ఆలోచనలకే నవ్వొచ్చింది.

శివాజికి ఆఫీసు పని, ఆఫీసు పాతవే కదా- కొత్తవి కొన్నాళ్ళకి పాత పడిపోయి అలవాటై రొటీన్ గా మారిపోయింది. అలాగే, పెళ్ళం పాతదై పోయింది.

మొదటి రోజుల్లో.... రోజంతా పెళ్ళాం కావాలన్నా కోరిక ఆ థ్రిల్ ఎందుకు వుంటుంది.

పెళ్ళాం మగవాడి జన్మహక్కు-.ఇంట్లో 24 గంటలు వుంటుంది. ఎప్పుడు కావాలన్నా దొరుకుతుంది, కాని ఎప్పటినుంచో కావాలనుకున్నా స్కూటర్ జ్ఞాపకం వచ్చింది ఆ రాత్రి నలందను గుండెపెకి చేర్చుకుని

"నందా" కట్నం డబ్బు యిస్తారు కదా! అని స్కూటర్ ఆర్డరు చేశాను. ఎంతో కష్టపడి ఏడు వేలకి సెటిల్ చేశాను. అడ్వాన్సు ఆఫీసులో తీసుకుని. అడ్వాన్స్ కూడా ఇచ్చేశాను ఇప్పటికే రెండు నెలల దాకా ఆగాడు. ఇక ఆగాడు.... తీసుకోకపోతే మర్యాదగ వుండదు...."

నలంద భర్త గుండెపె స్థానం సంపాదించి నందుకు స్వర్గంలో వున్నంత హాయిగా పడుకుంది (పాపం అల్ప సంతోషి)

మరునాడే నాన్నగారికి నలంద వుత్తరం రాసి పోస్టు చేసింది.

రెండు రోజుల్లో డ్రాఫ్టు వస్తుందో లేక పెకం తీసుకుని నాన్న-తమ్ముడో వస్తారని ఎదురు చూస్తూంది. (పాపం-పుట్టింటిపె అంత నమ్మకం ఆడపిల్లకి)

ఆ ఎదురుచూడటాంలో పక్షం రోజులు గడిచి పోయాయి. కనీసం జవాబు కూడా రా, లేదు.

నలంద ఇంటికి పెద్దమ్మాయి.పనిపాటూ, ఇంటి బాధ్యతా బాగాతెలుసు. ఇంటి పనంతా చేస్తూ అటు కాలేజీకి వెళ్ళి చదువుకునేది. సోమరి తనం తెలియనిది. చురుకైన పిల్ల. ఇక్కడ అత్తగారికి ఇంట్లో అందరికి అన్ని పనుల్లో సహాయంగా వెళ్లేది. ఇక్కడ కాలేజిలేదుగా వంటపని అంతా తనే తీసుకుంది.

కోడలు బుద్ధిమంతురాలు. మంచిది. అయితే ఆ కోడలు మంచితనం వాళ్ళుచేసిన అప్పు తీరుతుందా.

అందరికి తలలో నాలుకలా వున్నా నలంద టంగ్ క్లీనర్సు కొనుకొటానికి కూడ డబ్బు ఇవ్వలేదు. అప్పుల వాళ్లు అడుగుతున్నారు.

కట్నం ఇంత ఇవ్వమని అడగలేదు. అతడేగా ఇస్తానన్నాడు ఆ నమ్మకంతో అప్పు చేశాడు. అందుకే-

"నలందా" మీ నాన్న ఒట్టి బూటకపు (వెధవ) మనిషిలా వున్నాడు. ఏందుకు వచ్చిన బడాయిలు- అసలు మీనాన్నకి డబ్బు యిచ్చే వుద్దేశం వుందా" అంటూ అత్తగారు సాగదీయ సాగారు.

"వదినా! మీనాన్న డబ్బారాయుడు- హి-హి-" ఆడబిడ్డలు పరిహాసాలు.

తన తండ్రిని అన్నేసి మాటలు అంటుంటె ప్రాణం చివుక్కుమంది. (తన తండ్రి కాదా. పుట్టింటి మమకారం-)

"అమ్మాయ్. పెళ్లికాని బట్టల మకాణంలో చేసిన అప్పు అలాగేవుంది. బజారుకు పోవాలంటే భయంగా వుంది. చివరికి మామగారుకూడా అందుకున్నారు..

భర్త అవవరం తీరాక మరొక మాట మాట్లాడక గోడవైపుకు తిరిగి పడుకుంటున్నారు. అంటే భర్త గారు అలిగనన్న మాట, ఆరోజు చిరాగ్గా ఆఫీసుకు పోతుంటే అమ్మా-నాన్నలపై మొట్ట మొదటిసారిగా కోపం వచ్చింది.

"ఏమండీ. మా ఇంటికి వెళ్లివస్తాను." అంది.

ఆ మాటకొరకే ఎదురు చూస్తున్నవాడిగా శివాజీ - అప్పటికప్పుడు నలందను ప్రయాణం చేయించి బస్సు ఎక్కించి వచ్చాడు.

ఎవ్వరికోసం వెళ్తుంది. తన భర్త సుఖ సంతోషాలు ఆమెవి కదా. నేనొక్కడినే ఎక్కి వూరేగుదునా, సినిమాలకి, షికార్లకి రేపు పుట్టే దానిపిల్లలు, ఫామిలి అంతా ప్రయాణం చేయవచ్చు. హుషారుగా ఆ రోజు ఆఫీసుకి సెలవు పెట్టి సినిమాకి వెళ్లాడు.

సినిమా అయిపోగానే, స్కూటర్లపై జంటలుజంటలుగా వెళ్లేవాళ్ళవైపు ఈర్ష్యగా చూశాడు.

పెళ్లాం (పెళామో-మరెవ్వరో) నడుం చుట్టూ చెయ్యివేసి వీపుపై బరువంతా వేసి వాలిపోయే దర్జాగా వెళ్తున్న రైడర్లను చూస్తూ— మీరు స్కూటర్ పె చేసే వెర్రి ఆటలు నాకు తెలుసు — మీ అనుభవం మీ యోగం నాకు వుంది. స్పీడుగా స్కూటర్లో ఇంటికి వచ్చేశాడు (వూహల్లో)

నలంద కోసం (నలంద తెచ్చే డబ్బు కోసం) ఎదురు తెన్నులు చూస్తున్నాడు

నలంద ఒంటరిగా ప్రయాణంచేసి వచ్చి నందుకు ఆశ్చర్యపోయారు పుట్టింటివాళ్లు.

అల్లుడుగారు ఏడీ, అంటూ పరామర్శించారు. కన్నకూతురే అయిన అత్తవారింటికి వెళ్ళింది. మర్యాదగా, గౌరవంగా చిన్న మర్యాదలు చేస్తూ అప్యాయంగా పలకరిస్తుంటే నలందకు కొత్తగా వుంది. ఇబ్బందిగా వుంది. తను పరాయిదై పోయిందా అని అనిపించక పోలేదు. కాని వారి ప్రేమలో కరిగిపోయింది.

తను ఎందుకు వచ్చిందో ఖచ్చితంగా చెప్పలేకపోయింది. తనవాళ్లు, కన్నవాళ్లు, ప్రేమ వున్నవాళ్లు ప్రేమతో ఇస్తామన్నారు కాని అప్పు వేరుగదా. నక్షత్రకుడిలా నిలబెట్టి ఎలా వసూలు చేస్తుంది. కన్నవారే అయినా అడగాలంటే అభిమానంగా వుంది.

నాన్నగారు అసలు కట్నండబ్బు సంగతి ఎత్తనేలేదు. తను వుత్తరాలు వ్రాసినట్లు, చేరినట్లు చెప్పనేలేదు. ఆ డబ్బు ఇచ్చే ప్రయత్నాలు కాని సూచనలు గాని ఏమి కనుపించలేదు.

శివాజి అక్కడ సస్పెన్స్ భరించలేక ఆదివారం రోజున వచ్చాడు.

తన కోసంభర్త వచ్చాడు. తను లేకపోతే అతనికితోచదు వుండలేదు అనుకుంది (పాపం-భర్తనే నమ్ముకున్న పిచ్చితది.)

భర్తకు సెలవు వుండదు. అందుకే వెంటనే ప్రయణం కట్టింది.

"అప్పుడే వెళ్లిపోతారా - పది రోజులైనా వుండరా, అయ్యో ఆదివారం. అంగళ్లు వుండవే...." అంటూనే బస్సు టిక్కెట్లు రెండు అడ్వాన్స్ బుక్కింగు చేయించి తెచ్చియిచ్చాడు.

ఇష్టం వున్నా లేకపోయినా నలందను తీసుపోక తప్పలేదు

బస్సు ఎక్కుతూ "నాన్నగారు! కట్నం పైసలు...."

ప్రాణం బిగపెట్టుకొని చెప్పలేక చెప్పింది.

"ఆపని మీదనే వున్నాను. కొనబోతే కొరివి, అమ్మబోతే అడవి.... కొన్ని రోజులు ఓపిక పడితే ఆ స్థలానికి గిరాకి పెరిగే సూచనలు వున్నాయి - ఆ స్థలం మీద, ఎంత వచ్చినా మీకేగా- వడ్డీ పెరుగుతుందనుకోండి...." పెద్దగా చెప్పాడు నలుగురు వినేలాగ.

మామగారు అంతగట్టిగా ఖచ్చితంగా చెప్తున్నాడు ఈరోజు కాకపోతే రేపు ఇవ్వక ఎక్కడికి పోతాడు. మధ్య తరగతి శివాజికి ఆ మాత్రం ఓర్పు వుంది రేపటి మీద ఆశతో బ్రతకటానికి అలవాటు పడిన వాడు భార్య పొందులేక వారం రోజులైంది. అవసరం తీరేదాక నలందతో బాగానే వున్నాడు. (ఆ తర్వాత మళ్ళీ మొదటికి వస్తుందని గ్రహించని అమాయిక) నిజంగా తన భర్తకి తనపైన బోలెడు ప్రేమ వుంది. (ఆ ప్రేమ వుంటే చాలు మరేమి అవసరం వుండదు ఇండియన్ లేడీ ఈజీగా బ్రతికేస్తుంది.)

వట్టి చేతులతో వచ్చిన నలందకు మూతి విరుపులు సూటిపోటిమాటలే పలుకరింపులయ్యాయి. ఏం ముంచుకుపోయిందని పెళ్లాంని తెచ్చాడు. కట్నం తెచ్చేదాక దానిని గుమ్మం తొక్కనీయకుంటే తెలిసి వచ్చేది. ఇలావుంటే వీడికి స్కూటర్ కాదు కదా కనీసం హెల్మెట్ అయినా దక్కదు. "అంటూ ఇంట్లో అందరూ దెప్పి పొడిచారు.

ఆరోజే శివాజి తల్లి తండ్రి తేల్చేశారు.

"ఇంతవరకు పోషించాం. చదువు చెప్పించాం-ఉద్యోగం ఇప్పించాం-పెళ్లి చేశాం. మా బాధ్యత తీరిపోయింది. ఇక నిన్ను-నీ భార్యను పోషించలేం" అన్నారు

శివాజికి అర్థంకాలేదు.

"నీవు తెచ్చే ఐదువందల్లో ఈకాలం ఏంవస్తుంది. మీ ఖర్చులు- మీ తిండికి - సినిమాలు-షికార్లు ఇల్లు-ఇన్ని వస్తాయనుకున్నారా.

మీరు వుంటున్న గది అద్దెకు ఇస్తే నూరో-రెండువందలో వస్తాయి. (ప్రతి సంవత్సరం ఇంటి అద్దె పెంచుకోవచ్చు) అంటూ మొఖమాటంలేకుండా చెప్పేశారు.

శివాజి గబగబ నోటిలెక్క వేశాడు (మనకు ఇంకా కాలిక్యులేటర్స్ అలవాటు కాలేదు)

పాలు-కూరలు- నెలకు సరిపడే సరకులు-బస్సు కర్చు, టిఫిన్-సిగరెట్లు- (అడపదడప తాగే బీర్ సంగతి మరచిపోయాడు)

ఇంటి అద్దె-అబ్బో-దేనికీరాదు- మరో ఐదువందలు వుంటేగాని-రోషంగా వేరే కాపురం పెట్టలేడు.

డబ్బు లేనివానికి రోషాలు అభిమానాలు పనికిరావు. అప్పు చేయలేడు. అప్పంటే శివాజికి తగని భయం. అప్పులవాళ్ళ బాధ పడలేక-వాళ్ళ వంశంలోనే ఎవరో వురేసుకున్నారట.

ఆ చేత కాని తనం- కోపం- తాపాలు- రోషాలు ఇంకెవరి మీద చూపిస్తాడు. ప్రతి మగవాడికి తేరగా దొరికింది ఒక్క భార్య వుంది కదా - తన ప్రతాపం అంతా భార్యపై చూపించాడు. నలందను కొట్టేదాకా వచ్చారు.

(హిందూదేశపు స్త్రీ భర్త ఇంటిని వదలి పోదు. తన్ని బయటికి లాగినా వాకిలి పట్టుకుని వ్రేలాడుతుందే కాని భర్త పాదాలు విడిచి పెట్టదు.)

ఆ స్త్రీ బలహీనత ఏమిటో తెలిసిపోయింది శివాజికి మరీచులకనై పోయింది. ఒక్కసారి కొట్టాలిగాని. ఆ తర్వాత మగాడికి అహం - ఆనందం ఎంతగా కలుగుతాయి ఇక! ఆ మగాడు విజృంభించి పోతాడు.

భర్త ప్రేమకు - అనురాగానికి దూరం అయిన స్త్రీకి విలువ లేదు. అందరికి లోకువై పోతుంది.

మరి ఆ స్త్రీ గతి అధోగతి! అందరికి బానిసై పోతుంది.

ఆత్మాభిమానం వున్న ఈనాటి స్త్రీ మానసికంగా ఎంత ఆవేదన పడుతుందో కృంగి పోతుందో - అభిమానం వున్న ప్రతి ఒక్కరికి అర్థమవుతుంది. తన ఆవేదన, తన తాపం - కోపం - అభిన్న రోయిత అంతా కన్నీరు కాగా కన్నీటి బొట్లనే అక్షరాలుగా మార్చి పుట్టింటికి వుత్తరం రాసింది.

ఆ వుత్తరం చదువుకున్న తండ్రిగారు మండిపడ్డాడు.

"చూశావా! నీ కూతురు ఆడ పిల్ల" అనిపించుకుంది. మొగుడికి స్కూటర్ కొనిపెట్టాలట. కని పెంచి - చదువు చెప్పించిన తండ్రి అడుక్కుతింటే పర్వాలేదు....ఛూ-ఛూ-ఏంపిల్లలో - నేరకపోయి కన్నాను. ఆ స్థలం చూసుకునే కదా గర్వంగా వున్నాను. దాని పెళ్ళి అయిపోగానే సరా! ఇంకా పెళ్ళి కావలసినవాళ్లు నాన్న గుండెల కుంపట్లో ఒకటి కాదు రెండు వున్నాయి, అని ఏమాత్రమైన జాలి వుందా!...."

"ఆ పిల్ల అక్కడ ఏం బాధలు పడు తుందో! నెలతప్పినట్లుగ వుంది." తల్లి మెల్ల స్వరాన తనలోతాను అనుకున్నట్లుగా అంది.

"కట్నంలేదు గిట్నం లేదు.' మళీ అడిగితే కేసుపెట్టా, కట్నం నేరమని తెలియదూ-అరుచుకుని అలసిపోతారు."

"మరి ఆరోజు ఎందుకు చెప్పారు! మన తాహతుకు తగినట్లు చేసేవాళ్ళం."

"అప్పుడు అనుకున్నాము - అప్పుడు పదివేలు చేసేది ఇప్పుడు నలభై వేలుదాక పెరిగింది.

"కన్నావుగా కొడుకు రేపు వాడికి ఏమైనా మిగల్చకపోతే వచ్చినవాళ్ళకి చెప్పేగతి! ఆ చిప్పే యికి యిస్తాడు (అదీ పాయించే)...."

అలా అరుస్తున్న భర్తకి ఏమి చెప్ప లేక ఆ ఇల్లాలు (అందరి ఆడవాళ్ళలాగే) లోపలికి వెళ్ళిపోయింది.

ఆ రాత్రి నలంద పిచ్చిపిగ్గుగా మురి పాలు పోతూ- (మనకి సిపాయి వస్తుం దని చెప్పితే ఆనందంలో కననుముంచేస్తా డనుకుని)

భర్త ప్రక్క చేరింది.


"ఏమిటీ కడుపు వచ్చిందా" అన్నట్లు చూశాడు-ఈ సమయంలోనే నలందపై కక్ష తీర్చుకోవాలనిపించింది.

"ప్రతి ఆడదేకాదు-ఆ వెగో ఆ వీధిలో కుక్క-బురద గుంటలో పంది-నెలతప్పి ఈనుతాయి, ఆడవాళ్లు కంటారు - అంతు వులు ఈనతాయి-అంతే తేడా...."

ఆ తర్వాత మాటలు వినంద వినలేదు.

ఇతనా తన భర్త! తన పిల్లలకి తండ్రి ఇతనా! భార్య ప్రేమ-సూపర్ విలువ చేయదా?

తను ఇచ్చిన ప్రేమ-చేసిన సేవ భర్తనే నమ్మిన తన మనస్సుకు ఖరీదు కట్ట




గలిగితే? తను ఇచ్చే శరీర సుఖానికి ఖరీదు ఇవ్వగలిగితే!

(శరీరంలో రక్తమాంసాలు వున్నంత వరకు ఇస్తుందని గ్యారంటీ మెడలో మంగళసూత్రాలు వుండనే వున్నాయి)

చచ్చిబ్రతికి అతని వంశాన్ని వృద్ధ రిస్తుంది- దోసిళ్ళతో మమతానురాగాలు - వాళ్ళకు కుమ్మరిస్తుంది. దాని విలువ ఎంత?

భర్తనే మగవాడికి తెలియకపోవచ్చు- అత్తింటివాళ్లు పరాయివాళ్లు — కొత్తవాళ్లకి ప్రేమ వుండదు. కాని తనను ఈ భూమి మీదకు తెచ్చిన తల్లి-తండ్రుల మాటేమిటి వారు తనకు చేపిందేమిటి! చదువుకో మన్నారు చదువుకున్నది. వద్దు పెళ్ళి చేసుకో అన్నారు. వీడు నీ భర్త వీడి మాట వినాలి. ఎన్ని కష్టాలైనా సరే-భర్తని విడిచి రాదు పతివ్రత అన్నారు. పుట్టింటి వాళ్ల మోసంచేశారు. కత్తికిరెండువైపులా పదును. ఆవరాగా ఏవైపు పట్టుకోలేదు..

తెల్లని కాయితంపై ముత్యాలంటి అక్షరాలల్లో "తన ఆత్మహత్యకు ఎవ్వరూ బాధ్యులు కారు ఈ దేశంలో ఆడదానిగా పుట్టినందుకు నాదే తప్పు-నాదే తప్పు."

అని రాసి, గురకపెట్టి నిద్రపోతున్న భర్త పాదాలను తాకి నమస్కరించింది. (పిచ్చిముండ) గంగను ఆశ్రయించింది.

నీళ్లల్లో దూకుతూ క్షణం ఆకాశంవైపు చూపింది. భగవాన్ నా ఆర్తనాదం నీకైనా వినిపిస్తుందా! అన్నట్లు చూచి చల్లని నీళ్లల్లోకి దిగిపోయింది నలంద.

నీళ్లల్లోనుంచి నీటి బుడగలు పైకి వస్తున్నాయి. ఆ బుడగల్లోనుంచి విని పిస్తున్న ఆర్తనాదం ఎవ్వరిదీ?

ఓ మగవాడా! ఒక్క-క్షణం ఆగు - ఆర్తనాదం నీ అక్కదో! చెల్లిదో నీ భార్యదో కావచ్చు-లేదా నీ కూతురిదేమో! సరిగ్గా విను....

★ ★

జనం : గర్జించని ఘనాఘనం

కవితా నిర్వచనలు——

తారలు: ఆశల బారులు